


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 137 | బుధవారం 21 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 137 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 2 WEDNESDAY January 2026 PAGES : 8 Rs :2-00


## ఏపీలో పదోతరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ విద్యార్థులకు కీలక అలర్ట్ ఇచ్చింది. 2026 మార్చిలో నిర్వహించబడే ఎస్ఎస్సి, ఓ ఎస్ ఎస్ సి పరీక్షలతో పాటు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షల సమగ్ర షెడ్యూల్ ను విడుదల చేసింది. మార్చిలో నిర్వహించబడే పరీక్షలకు విద్యార్థులు ప్రిపరేషన్ సమర్థవం తంగా ప్రణాళికబద్ధంగా చేసుకోవడానికి వీలుగా ముందుగానే టైం టేబుల్ ను ప్రకటించింది.ఏపీ పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన టైం టేబుల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు మార్చి 16 2026 ను ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు కొనసాగుతాయి. పరీక్షలన్నీ ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు ముగ్గులు ముగుస్తాయి. ముఖ్యంగా ప్రధాన పేపర్ల పరీక్షలు ఈ సమయంలో జరుగుతాయి.షెడ్యూల్ ప్రకారం మార్చి 16వ తేదీ ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 18వ తేదీ సెకండ్ లాంగ్వేజ్, మార్చి 20వ తేదీన ఇంగ్లీషు పరీక్షలు ఉంటాయి. విద్యార్థులకు అత్యంత కీలకమైన గణిత పరీక్ష మార్చి 23వ తేదీన, సైన్స్ విభాగంలో ఫిజికల్ సైన్స్ మార్చి 25వ తేదీన, బయోలాజికల్ సైన్స్ మార్చి 28వ తేదీన నిర్వహిస్తారు. ఇక సోషల్ స్టడీస్ పరీక్ష మార్చి 31వ తేదీన ఉంటుంది.ప్రధాన పరీక్షల తర్వాత మార్చి 31వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ టు, ఓఎస్ఎస్సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్ వన్ పరీక్షలు ఉంటాయి. ఏప్రిల్ 1న ఓఎస్ఎస్సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2తో పాటు, ఎస్ఎస్సి , ఒకేషనల్ కోర్స్ థియరీ పరీక్షలను నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలతో పాటు ఒకేషనల్ కోర్సులు వంటి కొన్ని నిర్దిష్ట పేపర్లకు మాత్రం పరీక్ష ముగింపు సమయం 11.30నిమిషాల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు చెప్పారు.ఇక SSC పరీక్షల నిర్వహణ పైన విద్యాశాఖ బోర్డు కొన్ని కీలక సూచనలను కూడా చేస్తోంది. అకాడమిక్ కోర్సులకు సంబంధించిన సబ్జెక్టులు ఎస్ఎస్సి వారికి, ఓ ఎస్ఎస్సి విద్యార్థులకు ఉమ్మడిగా ఉంటాయని విద్యా శాఖ పేర్కొంది. పరీక్ష సమయంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, తమకు కేటాయించిన సరైన ప్రశ్న పత్రాన్ని అడిగి తీసుకోవాలని బోర్డు సూచిస్తోంది.పొరపాటున ఎవరైనా తప్పుడు ప్రశ్నాపత్రానికి సమాధానాలు రాస్తే వారి ఫలితాలు రద్దయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, తాము ఏ పరీక్ష రాస్తున్నామో ఆ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని తీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైనే ఉంటుందని స్పష్టం చేసింది. ఈ షెడ్యూల్ ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ అధికారికంగా ధ్రువీకరించారు. అంతేకాదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెలవుల జాబితా 2026 లోబడి ఈ పరీక్షా షెడ్యూల్ ఉన్నట్లుగా పేర్కొంది.

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



న్యూఢిల్లీ : బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు.అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## రాష్ట్రానికి రండి... పరిస్థితులు గమనించండి



అమరావతి:ఏపీని మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని, పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం అతిపెద్ద మార్కెట్ అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై అన్నారు. ఏపీకి వచ్చి రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోన్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని, అందులో ఏపీ మొదట నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దావోస్ పర్యటనలో రెండో రోజు జరిగిన 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం ప్రసంగించారు.దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై సెషన్‌లో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర అంశాలపై దృష్టి పెట్టినట్టు చెప్పారు.ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోను డ్రోన్లను ఉపయోగిస్తామని సీఎం చెప్పారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీ నుంచి లాంచ్ చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. 1,054 కిలోమీటర్ల సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీ బలమని చెప్పారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందన్నారు.'దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నాను. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాను. కొత్త ఆలోచనలు పంచుకుంటాను. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు... అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉంది. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉంది. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తీసుకురావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయి. ప్రతీ రంగంలో నిర్దిష్ట లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. 'కలిసి ఎదుగుదాం... కలిసి పయనిద్దాం... భవిష్యత్‌ని కలిసి నిర్మిద్దాం...' - సీఎం చంద్రబాబు.

బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏఓ, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సెషన్‌కి హాజరైన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల దగ్గరకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు.

## మహిళా కానిస్టేబుల్ జయశాంతికి మంత్రి అనిత అభినందనలు



అమరావతి: మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించిన తీరును మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా జయశాంతి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జయశాంతి వంటి వారి నిబద్ధత వల్ల పోలీసు శాఖపై ప్రజల్లో మరింత గౌరవం, నమ్మకం పెరుగుతాయని మంత్రి అనిత అన్నారు. జయశాంతి చూపిన స్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. హోంమంత్రిని కలిసేందుకు జయశాంతి ఆసక్తి చూపగా, త్వరలోనే తప్పకుండా కలుద్దామని అనిత హామీ ఇచ్చారు.ఈ విషయంపై మంత్రి అనిత ఎక్స్ వేదికగా ప్ర?త్యేకంగా పోస్టు పెట్టారు. పోలీసుల గౌరవాన్ని పెంచిన జయశాంతిని సోషల్ మీడియాలో అభినందించిన ప్రతిఒక్కరికీ పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## వీధి శునకాల అంశం... మేనకా గాంధీపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



న్యూఢిల్లీ : వీధి కుక్కల అంశానికి సంబంధించిన కోర్టు ఆదేశాలను విమర్శిస్తూ కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ఇచ్చిన తీర్పుపై మేనకా గాంధీ చేసిన విమర్శలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని పేర్కొంది.వీధి శునకాల అంశంపై సుప్రీంకోర్టు నేడు మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మేనకా గాంధీ విమర్శలపై అసహనం వ్యక్తం చేసింది. ఆమె ఎలాంటి ఆలోచన లేకుండా అందరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారని మండిపడింది.కోర్టు ఆచితూచి వ్యవహరించాలని మేనకా గాంధీ తరఫు న్యాయవాది చెప్పడాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అసలు మీ క్లయింటు మేనకా గాంధీ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసా ఆమె పాడ్‌కాస్ట్‌ను విన్నారా ఎలాంటి ఆలోచన లేకుండా ఆమె అందరిపై వ్యాఖ్యలు చేశారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.ఆమె వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమేనని, కానీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు వీధి శునకాల సమస్యను కట్టడి చేసేందుకు ఆమె ఎంత బడ్జెట్ కేటాయించారని సుప్రీంకోర్టు మేనకా గాంధీ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. శునకాలకు ఆహారం పెట్టే వారిని బాధ్యులుగా చేయాలని న్యాయస్థానం తేలిగ్గా చెప్పలేదని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వ్యాఖ్యానించిందని అన్నారు.

## దుర్గం చెరువును వారు పట్టించుకోవడం లేదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

- దుర్గం చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- దుర్గం చెరువులో పెరిగిన గుర్రపుడెక్క: బాధ్యతను హైడ్రా తీసుకుంటుందన్న రంగనాథ్



హైదరాబాద్: దుర్గం చెరువును సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, ఇక నుంచి ఆ బాధ్యతను తాము తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. దుర్గం చెరువు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, నీటిపారుదల, రహేజా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు.సమీప ప్రాంతాల నుంచి మురుగు నీరు చేరడం వల్లే దుర్గం చెరువులో గుర్రపుడెక్క భారీగా పెరిగిందని రంగనాథ్ అన్నారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.దుర్గం చెరువులో గుర్రపుడెక్క పెరగడంతో పర్యాటకం దెబ్బతిన్నది. చెరువులో పర్యాటక బోట్లు కూడా తిరగడం లేదు. బోటింగ్ లేకపోవడంతో సందర్శనకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో కలిసి హైడ్రా కమిషనర్ దుర్గం చెరువును సందర్శించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పెసర, సెనగ పంటల సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 20:
పెసర సెనగ పంటలపై రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆర్ ఏ ఆర్ ఎస్ లాం శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు చేశారు. మంగళవారం ఆర్ ఏ ఆర్ ఎస్ లాం శాస్త్రవేత్తలు డాక్టర్ డి మోహన్ రెడ్డి, పప్పు ధాన్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్, డాక్టర్ పి కిషోర్ వర్మ , పెథాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గోపాల స్వామి , ఎంటమాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మండలంలోని అడుసుమల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన పెసర పైరును, శనగ పైరును పరిశీలించారు. పెసర పంటలో మారుకా మచ్చల పురుగును గమనించడం జరిగిందని తెలిపారు నివారణకు రైతులు వెంటనే క్లోరంత్రాని లిప్రోలీన్ 60 ఎం.ఎల్ లేదా ఫ్లూబెండమైడ్ 40 ఎంల్ ఎకరాకి పిచికారి చేసుకోవాలని సూచించారు. శనగ పైరుకు సంబంధించి ఎండు తెగులు నివారణకు ముందస్తు చర్యగా దుక్కిలో 100 కేజీల పశువుల ఎరువుకు రెండు కేజీల ట్రైకోడెర్మ వీరిడి కలిపి చల్లుకోవాలని చెప్పారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ప్రవీణ, మండల వ్యవసాయ అధికారి కె.భాస్కరరావు, ఏటీఎం హారిక, ఎంపీఓ భాగ్యరాజు,గ్రామ రైతులు పాల్గొన్నారు.


# 18 సంవత్సరాల నిండి,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి

### ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె . పరంధామ రెడ్డి



రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 20 :
పరిణతి చెందని వయసులో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దని జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె . పరంధామరెడ్డి విద్యార్థులకు సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానికి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి రంగారావు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలకు సరైన వయసు రాకుండానే వాహనాలను నడిపేందుకు అనుమతించడం చాలా ప్రమాదకరమని తెలిపారు. పిల్లలు ప్రమాదాలకు గురైతే వారి తల్లి తండ్రుల పరిస్థితి దయనీయంగా మారుతుందనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించలని విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలను





నడపాలన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవలని విద్యార్థులను ఆదేశించారు. విద్యార్థులకు రోడ్డు రూల్స్ పై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. కిషోర్ బాబు, శ్రీ చైతన్య కాలేజ్ ప్రిన్సిపాల్ పి. మోహన్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్య శిక్షణలు... ఉపాధే లక్ష్యం



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 20: జిల్లాలోని యువతకు నైపుణ్య శిక్షణలు అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. పీఎంకేవైతో పాటు ఇతర నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు, అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు, ప్రాథమిక రంగంలో శిక్షణ అవకాశాలు, ఉద్యోగ మేళాల నిర్వహణ అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. అలాగే పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రస్తుత స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నైపుణ్య శిక్షణలు నిరంతరాయంగా కొనసాగాలని, యువతకు నాణ్యమైన శిక్షణలు అందించి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్?మెంట్ అధికారి మాధవి, ఆర్టీసీ ఆర్ఎం విమల, డీఆర్?డీఏ పీడీ సింగయ్య, డీఎంహెచ్వోవిజయమ్మతోపాటుఇతరఅధికారులు పాల్గొన్నారు.

# భూ యజమానులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేయాలి: కలెక్టర్



**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 20:**
వెబ్ ల్యాండ్ లో ఇతరులు కేటగిరి కింద ఉన్న భూమికి యజమానులను గుర్తించి వారి పేరుతో ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వెబ్ ల్యాండింగ్ లో ఇతరుల కేటగిరి కింద నమోదైన భూములను కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 6,516 ఎకరాల భూమి ఉండగా, ఇతరుల కేటగిరిలో 2,764 ఎకరాల భూమి ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. భూమి ఎవరిదో తెలియకుండా వెబ్ ల్యాండ్ లో ఇతరులు అనే కేటగిరి కింద ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. వెబ్ ల్యాండ్ లో జరిగిన నమోదు ప్రక్రియ సక్రమంగా లేకపోవడంతో, భూముల రీ సర్వేను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒక గ్రామంలోనే ఇతరులు కేటగిరీలో వేల ఎకరాలు ఉండడంపై రెవెన్యూకు సంబంధించిన భూముల దస్త్రాలను పరిశీలించారు. వెబ్ ల్యాండ్ తెరిచి చూశారు. అనంతరం క్షేత్రస్థాయిలోకి వెళ్లి భూములను పరిశీలించారు. 590 సర్వే నెంబర్ కింద ఆవుల నాగేశ్వరరావుకు సంబంధించిన ఎనిమిది ఎకరాల భూమి ఉందని, తల్లిదండ్రుల పిత్రార్జితంగా వచ్చిన భూమిని పంచుకోకపోవడంతో అని ఈ సమస్య వచ్చిందని గుర్తించారు. సంబంధిత రైతులతోనూ ఆయన మాట్లాడారు. మరో 85 సెంట్లు భూమి అదే సర్వే నంబర్ లో ఉందని, వాటిని పంచుకోవాల్సి ఉందని రైతులు కలెక్టర్ కు వివరించారు. ఆ భూములను సర్వే చేయాలని, గ్రామాలలో విచారణ జరిపి వెబ్ ల్యాండ్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.

**సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్**

సచివాలయాల సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఆ సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. సిబ్బంది ఆన్ లైన్ హాజరు పరిశీలించగా కొందరు హాజరు వేయకపోవడంపై నిలదీశారు. అక్కడ విఆరచవతీతీచ రెండు నెలల నుంచి సెలవులో ఉండడంపై ఆరా తీశారు. తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్ కిరణ్, మహిళ పోలీసు ఆలస్యంగా రావడంపై మందలించారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయాల సిబ్బంది సచివాలయంలోనే ఉండాలని ఆదేశించారు. ఆ సమయంలో విధులలో లేకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ వెళ్తే రద్దు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఈడిఎం కుమార్ రాజన్, ఉప తహసిల్దార్ శ్రీదేవి, తదితరులు ఉన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధి



రాయల్ జర్నలిజం (బాపట్ల),జనవరి 20:
నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధితో పాటు ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధి జిల్లా సలహా మండలి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిజాంపట్నం ఓడరేవును అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సాగరమాల పథకం కింద ఏపీ మ్యారీ టైం బోర్డు సంయుక్తంగా నిజాంపట్నం ఓడరేవును అభివృద్ధి చేస్తుందన్నారు. మత్స్యకారుల వేట సామర్థ్యం పెంచడం, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి పెంచడమే లక్ష్యంతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. జీవో ఎంఎస్ నెంబర్ 22 ఆధారంగా సేవా పన్ను వసూలు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మత్స్యకారులకు అత్యాధునికమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, నిర్వహణ, పర్యవేక్షణ కొరకు సేవ పన్ను వసూలుపై అభిప్రాయ సేకరణ చేపడుతుందన్నారు. మత్స్యకారుల వేట, బోట్ల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వసతుల కల్పన నిర్వహణపై 22 రకాల విభాగాలకు సేవ పన్ను ఎంత విధించాలో మత్స్యకారులు తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. మత్స్యకారులు తమ సంఘాలతో చర్చించుకుని లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. నిజాంపట్నం ఓడరేవును అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందు కొరకు ఎనిమిది మందితో జిల్లా స్థాయి సలహా మండలి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఓడరేవు పర్యవేక్షణ, పరిశుభ్రత, సేవ పన్ను వసూలు అంశాలను కార్య నిర్వహణ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో మరో ఏడుగురితో కమిటీ ఏర్పాటు అయిందని, ఈ కమిటీకి చైర్మన్ గా ఏపీ మారిటైం బోర్డు కన్వేజరేటర్ చైర్మన్ గా వ్యవహరిస్తారన్నారు. 375 నాటికల్ మైల్స్ వరకు సముద్రంలో వేట సాగించడానికి అనుమతి ఉందన్నారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో మత్స్యశాఖ జెడి గాలి దేముడు, ఏపీ మారిటైం బోర్డు కన్వేజరేటర్ బివిఎన్ మూర్తి, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కన్నా భూశంకర్, స్వర్ణాంధ్ర మెకనైజ్డ్ బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు బి రామకృష్ణ, మొగదారమ్మ తల్లి బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడి సైదా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా వాసవీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

### పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సాంబన్న కు స్వాగతం పలికిన వేద పండితులు: పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి

### ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం.....ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (మార్టూరు), జనవరి 20:
ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆర్యవైశ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి త్యాగం, ధర్మనిష్ఠ, స్త్రీ గౌరవ పరిరక్షణ గుణాలు సమాజానికి శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఆర్యవైశ్య సమాజానికి ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు వాసవి దేవి తనతో పాటు 102 మంది ఆర్యవైశ్య కన్యలతో అగ్నిప్రవేశం చేసిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే అపూర్వమని తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భరోసా ఇచ్చారు. సామాజిక సమరసత, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. వాసవి దేవి సందేశాన్ని యువత ఆచరణలో పెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పునర్వైభవం



రాయల్ జర్నలిజం (మార్టూరు), జనవరి 20:
పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మార్టూరు మండలం కోనంకి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ శిబిరాలు కొనసాగుతున్నాయని, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశుపాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. శిబిరాల ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని అన్నారు. ఈ శిబిరాల్లో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారిత వీర్యనాళికల ద్వారా పెయ్య దూడల ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, గోకులాల షెడ్లు, పశు బీమా వంటి పథకాలతో పశుపోషకులకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంతో పశుగణ రంగానికి పునర్జీవనంచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జన్మభూమి కార్యక్రమాల ద్వారా పశు ఆరోగ్య శిబిరాలు పండగ వాతావరణంలో నిర్వహించేవారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పశుగణ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పశుగణ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు., ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకంపై త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ వెటర్నరీ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్?ను త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు 104 టోల్?ఫ్రీ నంబర్?కు కాల్ చేస్తే వైద్య సేవలు, 1962 టోల్?ఫ్రీ నంబర్?కు కాల్ చేస్తే పశువులకు వైద్యం అందించే అంబులెన్స్?లు గ్రామాలలో చేరుకుంటున్నా యన్నారు. కార్యక్రమాల్లో పశుపోషకులు , రైతులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 20:
సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సమర్థంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదు మండలాలు విడిపోయిన తర్వాత జిల్లాలో 351 గ్రామపంచాయతీలు ఉండగా 11.25 లక్షల జనాభా ఉన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2,95,495 గృహాలు ఉన్నాయని, ఒక లక్ష 26 వేల 122 గృహాలకు కుళాయి కనెక్షన్ ఇచ్చామన్నారు. మరో ఒక లక్ష 28,873 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అమృతధారా పథకం కింద నీటి సరఫరా కొరకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి 55 లీటర్ల పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రస్తుతం జల జీవన్ మిషన్ కింద రూ.159.88 కోట్లతో 619 పనులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రస్తుతం రూ.93.83 కోట్లతో 248 పనులు మాత్రమే చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా బ్యాంకులకు జిల్లా పరిషత్ నుంచి రూ.4.39 కోట్లు నిధులు రావాల్సి ఉందని, తక్షణమే విడుదల చేయాలని సూచించారు. తాగునీటి ట్యాంకులు, చెరువులు, నీటిని శుద్ధి చేసే ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్ద తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా చేపట్టాలని కలెక్టర్




ఆదేశించారు. 320 సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 186 మాత్రమే పూర్తి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. 2.63 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, నేటికీ 10,039 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎసచవతీతీచ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఏ పి డి బి సింగయ్య, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డ్వామా ఏపిడి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 20:
పర్యాటక ప్రాంతాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, సంరక్షణ అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గ్రామీణ పర్యాటక ప్రాంతాల తాగునీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాల కల్పన స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బీచ్ ల వద్ద పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులు, రిసార్ట్స్ నిర్వాహకులపై ఉందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ మొత్తాన్ని తనిఖీలు, ఆడిట్ లు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రిసార్ట్స్ అన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నడపాలని సూచించారు. ప్రతి రిసార్ట్స్ కు ఒక లైఫ్ గార్డు ఉండాలని, పర్యాటకలు ఉండే ప్రతి గది కి రెండు లైఫ్ జాకెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్ని రిసార్ట్స్ ఏర్పాటయ్యాయి, ఎన్ని గదులు ఉన్నాయి, అగ్నిమాపక శాఖ నుంచి ఎనచవతీతీచసి, విద్యుత్ శాఖ నుంచి ఎన్ ఓ సి ఉందా, సీసీ కెమెరాలు, వీధి విద్యుత్ దీపాలు ఉన్నాయా అనే ఏడు అంశాలపై సమగ్ర వివరాలు నివేదించాలన్నారు. జిల్లాకు పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రిసార్ట్స్, లాడ్జి ల వద్ద ఫిర్యాదుల పెట్టే ఉంచాలన్నారు. నిబంధన ప్రకారం అన్ని సదుపాయాలు రిసార్ట్స్ లలో ఉండాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ ల వద్ద పర్యాటకులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలపై ర్యాంకింగ్ ఇస్తామని కలెక్టర్ ప్రకటించారు. బాపట్లను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ఎస్ ఐ పి బి లో మాస్టర్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి నివేదిక అందజేశామన్నారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధి జరుగుతుందని, 2026 సంవత్సరంలోనే చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంతరించుకోనుందని వివరించారు. పారిశుద్ధ్యం సరిగా లేకపోతే ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించేలా పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. అలాగే బీచ్ లకు వచ్చే మహిళలకు సంరక్షణ చాలా ముఖ్యమన్నారు. ఆడపిల్లలను హేళన చేసినా, లైంగిక వేధింపులకు పాల్పడినా, ఇతర దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పర్యాటకులను అతిథులుగా భావించి మంచి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాకు మంచి పేరు తెచ్చే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం, రిసార్ట్స్ యజమానులు, సిబ్బందిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎసచవతీతీచ అనంతరాజు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), జనవరి 20:
మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పునీత సేబాష్టిన్ పండుగ సందర్భంగా మండలంలోని దేశాయిపేట పంచాయతీ సిలోన్ కాలనీ నందలి చర్చి ప్రాంగణమందు నెల్లూరు సహా వారస పిఠాధిపతులు పిల్లి ఆంథోనీ దాస్ చేతుల మీదుగా పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా పిల్లి ఆంథోనీ దాస్ మాట్లాడుతూ మార్పు సేవా సంస్థ పేద విద్యార్థులకు కంప్యూటర్ నందు ఉచిత శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో గర్వకారణమని, మార్పు సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా అద్భుతం అని తెలియజేశారు. సంస్థ ప్రతినిధుల కృషికి అభినందనలు తెలిపి భవిష్యత్తులోనూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనీ ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాథర్స్ టీ. కరుణాకర్, సిఏ. లాజర్, సంస్థ ప్రతినిధు మార్పు గ్రెగోరీ, జగన్, దేవదాస్, డి. షెడ్రాక్, మార్పు నరేష్ (జర్మనీ), జయకుమార్ నూతలపాటి (అమెరికా), సంఘ పెద్దలు, యువత, సంఘ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతి, అహింసలకు ప్రతిరూపం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు

## అమ్మవారు చూపిన మార్గం పోలీస్ శాఖకు ఆదర్శనియం: బి. ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 20:
శాంతి, అహింసలకు ప్రతిరూపం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. మాఘ శుద్ధ విదియ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ అమ్మవారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ వృత్తాంతం భారతీయ సంస్కృతిలో ఒక అద్వితీయ ఘట్టమని, అది సమాజానికి శాంతి, అహింసల మార్గాన్ని బోధిస్తుందని తెలిపారు. లోక కళ్యాణం కోసం, స్త్రీజాతి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం అమ్మవారు చేసిన త్యాగం నేటి కాలానికి ఎంతో



స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు. ముఖ్యంగా ఆయుధాల ద్వారా వచ్చే విజయం కంటే, ఆత్మబలంతో సాధించే అహింసా మార్గమే శ్రేష్ఠమని అమ్మవారు ఆనాడే నిరూపించారని కొనియాడారు. విష్ణువర్ధనుడి బలప్రయోగాన్ని ఎదిరించడంలో అమ్మవారు చూపిన ధైర్యం, యుద్ధం వల్ల జరిగే రక్తపాతాన్ని నివారించేందుకు ఆమె ఎంచుకున్న ఆత్మార్పణ మార్గం సామాజిక శాంతి పట్ల ఆమెకు ఉన్న చిత్తశుద్ధిని చాటిచెబుతుందని తెలిపారు. నేటి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరరహిత సమాజ స్థాపనకు అమ్మవారి బోధనలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘటనను విశ్లేషిస్తే, మహిళా భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలు ప్రధానంగా కనిపిస్తాయని అభిప్రాయపడ్డారు. పోలీస్ శాఖ పరంగా ప్రజల రక్షణకు, నేరాలను నివారించేందుకు అమ్మవారు చూపిన తెగువ ఆదర్శనీయమన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు సమాజం పట్ల సేవాభావంతో వ్యవహరిస్తూ, ప్రజల రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. చట్టాన్ని గౌరవిస్తూ, ధర్మబద్ధంగా జీవించడం ద్వారానే నిజమైన ప్రశాంతత లభిస్తుందని, బ్రహ్మకుండం వంటి పవిత్ర క్షేత్రాలు సమాజానికి నైతిక విలువలను అందించే స్ఫూర్తి కేంద్రాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, అడ్మిన్ ఆర్?ఐ మౌలుద్దిన్, డీసీఆర్?బీ ఇన్?స్పెక్టర్ కె. భుజంగరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఏపీలో ఉచిత బస్సు పథకం.. కండక్టర్‌కు షాకిచ్చిన మహిళ.. బస్సు ఫ్రీ కదా, అలా ఎందుకు చేసినట్లు!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న సమయంలో, కర్నూలు జిల్లాలో ఒక మహిళా ప్రయాణికురాలు కండక్టర్ వద్ద ఉన్న రూ. 6570 నగదును దొంగిలించింది. అప్రమత్తమైన కండక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ఆ మహిళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీకి భారీ ఆదాయం వచ్చినప్పటికీ, ఉచిత ప్రయాణాల వల్ల సుమారు రూ. 3 కోట్ల వరకు ఖర్చయినట్లు ఓ అంచనా.ఏపీలో మహిళలు స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. మహిళా ప్రయాణికులతో బస్సులు రద్దీగా మారాయి. అయితే ఓ మహిళ మాత్రం ఈ రద్దీని అవకాశంగా తీసుకుని కక్కుర్తి పడింది.. కండక్టర్ అలర్ట్‌గా ఉండటంతో ఆమె ఘనకార్యం బయటపడింది. కర్నూలు జిల్లా పాణ్యం సమీపంలో బనగానపల్లె వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కండక్టర్ దగ్గర ఉన్న డబ్బుల్ని ఒక మహిళా ప్రయాణికురాలు దొంగిలించింది. నగదు పోయినట్లు గుర్తించిన కండక్టర్ అలర్ట్ కాగా.. పోలీసులు బస్సులోని ప్రయాణికులందరినీ తనిఖీ చేసి, ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. కండక్టర్ ఫిర్యాదుతో ఆమెపై కేసు నమోదు చేశారు.బనగానపల్లెకు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కండక్టర్ తన వద్ద ఉన్న డబ్బును లెక్కించుకుంటుండగా.. అందులోంచి రూ. 6570 మాయమైంది. దీంతో కండక్టర్ కంగారు పడ్డారు. డబ్బు పోయిన విషయాన్ని గుర్తించిన కండక్టర్ వెంటనే బస్సును దగ్గరలోని పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. పోలీసులు బస్సు ఎక్కి ప్రయాణికులందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా, కండక్టర్ దగ్గర నుంచి డబ్బును దొంగిలించిన మహిళా ప్రయాణికురాలిని పోలీసులు గుర్తించారు. కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు ఆ మహిళా ప్రయాణికురాలిపై కేసు నమోదు చేశారు. దొంగిలించిన డబ్బును స్వాధీనం చేసుకునే ప్రక్రియలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నంద్యాలలో సంక్రాంతి పండుగ సందర్భంగాఆర్టీసీకిభారీగా ఆదాయం వచ్చింది. ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా సుమారు రూ.50 లక్షలు ఆర్జించినట్లు ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా తెలిపారు. 150 ప్రత్యేక బస్సుల్ని ఈ నెల 8 నుంచి 19 వరకు జిల్లా వ్యాప్తంగా నడిపారు. జిల్లా కేంద్రంలోనే వీటిలో 83 బస్సులు తిరిగాయి. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. అంతేకాద ఈ సంక్రాంతి పండుగ సమయంలో మహిళలు 'స్త్రీ శక్తి' పథకం కింద ఎక్కువగా ప్రయాణించారు. జిల్లాలో దాదాపు 7 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు చెబుతున్నారు. సంక్రాంతికి ఈ ఉచిత ప్రయాణాల వల్ల ఆర్టీసీకి సుమారు రూ.3 కోట్ల వరకు ఖర్చయినట్లు అంచనా వేస్తున్నారు.

# ఎట్టకేలకు మరో కొత్త హైవే.. అరగంటలో వెళ్లిపోవచ్చు అమలాపురం వెళ్లేవారికి పండగే



అమరావతి :కోనసీమ జిల్లాలో మరో రోడ్డను విస్తకరిస్తున్నారు. అమలాపురం వెళ్లేందుకు ఇకపై రద్దీ మార్గమే కాదు, కొత్త దారి దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు రావులపాలెం నుంచి పేరూరు వరకు 32 కిలోమీటర్ల కొత్త ఔఊ 216ఇ రహదారి నిర్మాణం మొదలైంది. 140 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ కొత్త రోడ్డుతో ప్రయాణం సులభతరం అవుతుంది. రైతులు తమ అభ్యంతరాలను 21 రోజుల్లోగా తెలియజేయాలని సూచన.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, రోడ్లపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో రోడ్లను విస్తరిస్తోంది. తాజాగా మరో రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రోడ్డు విస్తరణకు రంగం సిద్ధమైంది. జనాలు అమలాపురం వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న ఒకే మార్గం ఉంది. ఇప్పటివరకు అమలాపురం వెళ్లాలంటే రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట మీదుగా వెళ్లేవారు. ఈ మార్గంలో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉండేవి.. ఈ ఒత్తిడిని తగ్గించడానికే ఈ కొత్త రహదారిని నిర్మిస్తున్నారు.ఈ భారాన్ని తగ్గించేందుకు, ప్రత్యామ్నాయంగా కొత్త రహదారి నిర్మాణం వేగవంతమైంది. రావులపాలెం నుంచి అమలాపురం పేరూరు కూడలి వరకు ఔఊ 216కు అనుసంధానం చేసేలా 32 కిలోమీటర్ల పొడవునా ఔఊ 216ఇ నిర్మాణం, విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన 140 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. ఆ భూసేకరణ ప్రక్రియలో భాగంగానే నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ కొత్త రహదారి పూర్తయితే, అమలాపురం ప్రయాణం సులభతరం అవుతుంది. ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులోకి వస్తుంది. రూ.630 కోట్ల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు.కొత్తగా నిర్మించనున్న ఈ జాతీయ రహదారి 32 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీని కోసం దాదాపు 140 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ భూమిలో ఎక్కువ భాగం వ్యవసాయ భూములే. దీంతో పాటు పంట కాలువలు, కొన్ని చోట్ల శ్మశానవాటికలు, కాలిబాటలు, పుంత మార్గాలు, ప్రభుత్వ పోరంబోకు భూములు, గ్రామ కంఠాలు కూడా సేకరించాల్సిన జాబితాలో ఉన్నాయి. ఈ కొత్త రహదారి 216ఈ (పేరూరు కూడలి) వద్ద ప్రారంభమవుతుంది. ఇది 31.89 కిలోమీటర్ల వద్ద రావులపాలెం వద్ద ఔఊ 216ంకు అనుసంధానం అవుతుంది. అమలాపురం మండలం పేరూరు దగ్గర ఈ రహదారి నిర్మాణం మొదలవుతుంది. 'ఇందుపల్లి, ఈదరపల్లి, బండారులంక, నడిపూడి, పాలగుమ్మి, నేదునూరు, మొసలపల్లి, ఇరుసుమండ, ముక్కామల, వక్కలంక, పుల్లేటికుర్రు, మోడేకుర్రు, అవిడి, పలివెల, కొత్తపేట, దేవరపల్లి, వెదిరేశ్వరం, లక్ష్మీపోలవరం గ్రామాల మీదుగా ఈ జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది' అని తెలిపారు.జాతీయ రహదారి కోసం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో, నోటిఫికేషన్ లో పేర్కొన్న సర్వే నంబర్లలో భూములు కలిగి ఉన్న రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి అవకాశం కల్పించారు. భూములను ఇవ్వడానికి లేదా పరిహారం విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే, రైతులు తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించవచ్చు. ఈ ఫిర్యాదులను డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జేసీ కార్యాలయంలో స్వీకరిస్తారు. రైతులు తమ అభ్యంతరాలను తెలియజేయడానికి 21 రోజుల గడువు ఉంది. ఈ గడువులోగా ఫిర్యాదు చేయని పక్షంలో, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అంగీకరించినట్లుగా భావిస్తారు. కాబట్టి, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు, ఎట్టకేలకు వారి కల నెరవేరింది.. ఆ ప్రాంతానికి మహర్దశ, ప్రభుత్వం ఆదేశాలు

అమరావతి :పోలవరం జిల్లా చింతూరులో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.3.44 కోట్లు విడుదల చేసి, కొత్త వైద్య నిపుణులతో పాటు అదనపు పోస్టులు మంజూరు చేశారు. దీంతో ముంపు మండలాల ప్రజలతో పాటు, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది స్థానికులకు ఎంతో ఊరటనిచ్చే పరిణామం.పోలవరం జిల్లాలోని చింతూరు ప్రాంతవాసులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ప్రస్తుతం ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మంత్రివర్గ సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. విలీన మండలాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులతో ముంపు మండలాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గతంలోనే కూటమి ప్రభుత్వం ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని నిర్ణయించింది. ఇప్పుడు అధికారికంగా ఉత్తర్వులు వెలువడటంతో ఈ ప్రక్రియ వేగవంతం కానుంది. ఈ అప్‌గ్రేడ్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలు తీరనున్నాయి.గతంలో చింతూరులో ఉన్న వైద్యశాల కేవలం ఆరు పడకలతోనే పనిచేసేది. రాష్ట్ర విభజన తర్వాత 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం దీనిని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చింది. 2022 నుంచి ప్రత్యేక నిపుణులను నియమించి వైద్య సేవలను మెరుగుపరిచారు. అయినా సరే సామాజిక ఆరోగ్య కేంద్రంగా మారినా పూర్తిస్థాయి వైద్య సేవలు అందేవి కావు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలున్న రోగులను



భద్రాచలం, రాజమండ్రి, కాకినాడ వంటి పెద్ద ఆసుపత్రులకు పంపించేవారు. గత ఏడాది సుమారు 500 మంది రోగులకు సరైన వైద్యం అందించలేక, వారిని ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సి వచ్చేది. ఈ ఆసుపత్రికి చింతూరు, వరరామచంద్రాపురం, కూనవరం, ఎటపాక మండలాల ప్రజలే కాకుండా, పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు కూడా వైద్యం కోసం వస్తుంటారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీరందరికీ ఊరట లభించనుంది. మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.చింతూరు ఏరియా ఆసుపత్రిగా మారనుంది.. దీని కోసం ఏపీ ప్రభుత్వం రూ.3.44 కోట్లు విడుదల చేసింది. ఆర్ఎంవో స్థాయి అధికారితో పాటు వివిధ వైద్య నిపుణులు, 56 అదనపు పోస్టులు మంజూరు చేశారు. కొత్తగా ఆసుపత్రిలో ఎండీ, జనరల్ సర్జన్, చర్మవ్యాధి నిపుణులు, పిల్లల వైద్యులు, ఈఎన్‌టీ, ఎముకల వైద్యులు అందుబాటులోకి వస్తారు. వీరితో పాటు నలుగురు హెడ్‌నర్సులు, 24 మంది స్టాఫ్ నర్సులు కూడా సేవలు అందిస్తారు. ఈ అదనపు వైద్య సిబ్బందితో ఆసుపత్రి సేవలు మెరుగుపడతాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ముంపు మండలాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రి అభివృద్ధి వల్ల అనేక మందికి ఆరోగ్య సేవలు సులభతరం అవుతాయి.గతేడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. అధికారిక లెక్కల ప్రకారం 55,631 మంది ఔట్‌పేషెంట్ సేవలు పొందారు. అంటే బయట నుంచి వచ్చి చికిత్స చేయించుకున్నవారు. అలాగే, 10586 మంది ఆసుపత్రిలో చేరి ఇన్‌పేషెంట్ సేవలు అందుకున్నారు. వ్యాధి నిర్ధారణ కోసం 1,24,566 మంది రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఇది చాలా పెద్ద సంఖ్య. రోగ నిర్ధారణలో కీలకమైన ఎక్స్‌రే సేవలను 9706 మంది పొందారు. ఇక, 825 మందికి ప్రసవాలు జరిగాయి.ఇప్పుడు వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అవ్వడం వల్ల ఇబ్బందులన్నీ తొలగిపోతాయి. ఈ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# ఏపీలో రైతులకు పండగే.. ఏకంగా రూ.23వేలు, ఒక్కసారిగా పెరిగింది.. తెగ కొనేస్తున్నారు!



అమరావతి :సంక్రాంతి పండుగ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మిరపకాయల ధరలు గణనీయంగా పెరిగాయి. గుంటూరు మిర్చియార్డులో పలు రకాల మిర్చికి డిమాండ్ ఒక్కసారిగా పెరగడంతో పాటు, దిగుబడులు తగ్గాయి. ఈ క్రమంలో ధరల పెరిగాయి. అంతేకాదు ప్రధానంగా కారం మిల్లులు, పచ్చళ్ల తయారీదారుల నుంచి అధిక కొనుగోళ్లు మార్కెట్‌ను పుంజుకునేలా చేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల రైతులకు ఊరటనిస్తోంది.. వారంతా ఎంతో సంతోషంగా ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ తర్వాత మిరపకాయల ధరలు ఘాటెక్కాయి. గుంటూరు మిర్చియార్డులో 341, దేవనూరు డీలక్స్ రకాలకుధర పెరిగింది. మిరపకాయల ధరలు పెరగడానికి ప్రధాన కారణం సంక్రాంతి తర్వాత మార్కెట్‌లో గిరాకీ పెరగడమే. ముఖ్యంగా కారం ఎక్కువగా ఉండే మిరపకాయలకు రైతులు మంచి ధరలు ఆశిస్తున్నారు. గత రెండు వారాలుగా మిరపపొడి తయారీకి ఉపయోగించే రకాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దీనితో దేవనూరు డీలక్స్ రకం ధర క్వింటాకు రూ.4వేలకు పైగా పెరిగింది. 341 రకం మిర్చి కూడా దేవనూరు డీలక్స్‌తో పోటీ పడుతూ ధరలు పెంచుకుంటోంది. 334, నంబరు-5, సూపర్-10, 335 బ్యాడిగి వంటి ఇతర రకాల మిరపకాయలకు కూడా మంచి ధరలు లభిస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల మిరప రైతులకు కొంత ఊరటనిస్తోంది.వంటల్లో వాడే మిరపకాయల ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా 341, 355, దేవనూర్ డీలక్స్ వంటి రకాలకు డిమాండ్ పెరగడంతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దిగుబడులు తగ్గడం దీనికి ప్రధాన కారణం. కారం మిల్లులు, పచ్చళ్ల తయారీలో ఈ రకాలకు మంచి ఆదరణ ఉంది. గత నెల రోజులుగా గుంటూరు మిర్చియార్డుకు కారం కోసం ఉపయోగించే మిరపకాయల సరఫరా బాగా తగ్గిపోయింది. దీనితో దేవనూర్ డీలక్స్ మిరపకాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. జనవరి 6న క్వింటా రూ.20,500 పలికిన ఈ మిరపకాయల ధర, క్రమంగా పెరుగుతూ రూ.23వేలకు చేరింది. ఈ ధరల పెరుగుదల వినియోగదారులపై భారం మోపుతోంది. సాధారణంగా వంటల్లో రోజువారీగా వాడే మిరపకాయల రకాలకు మార్కెట్లో ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే, ఈసారి దిగుబడులు తగ్గడంతో పాటు, కొన్ని ప్రత్యేక రకాలకు డిమాండ్ పెరగడంతో ధరలు కూడా పెరిగాయి.గుంటూరు మిర్చి యార్డులో కారం రకాల మిరపకాయల సరఫరా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయి. కర్ణాటకలో పంట దిగుబడులు తగ్గడం, స్థానికంగానే కొనుగోళ్లు జరగడం దీనికి ప్రధాన కారణాలు. పచ్చళ్ల తయారుచేసేవారు, కారం మిల్లుల వ్యాపారులు, కారం స్టోర్ చేసేవాళ్లు పోటీ పడటంతో మార్కెట్ పుంజుకుంటోంది. సంక్రాంతి పండగ తర్వాత కూడా ఆశించినంత సరుకు రాకపోవడంతో ధరలు మరింతగా పెరిగాయి. సోమవారం గుంటూరు యార్డుకు 53వేల టిక్కీలు వచ్చినా, సెలవుల ముందుతో పోలిస్తే సరుకు రాక గణనీయంగా తగ్గింది. తేజ రకం మిరపకాయల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇతర వ్యాపారాల్లో ఉన్న కొంతమంది ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకుంటున్నారు. వారంతా మిర్చి వ్యాపారంపై దృష్టి సారించడంతో ధరలు మరింతగా పెరుగుతున్నాయి అంటున్నారు. మొత్తం మీద మిర్చికి ధరలు పెరగడంతో రైతులు ఆనందంలో ఉన్నారు.:

# తిరుపతికి మహర్దశ.. తిరుమలకు బదులుగా ఆ నాలుగు చోట్ల.. చంద్రబాబు మాస్టర్ ప్లాన్

తిరుపతి: తిరుమల శ్రీవారి సన్నిధిలో పెళ్లి చేసుకోవడం ఒక అదృష్టం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, తిరుపతిని ఒక ప్రముఖ వివాహ వేదికగా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు ఇటీవల చెప్పారు. తిరుచానూరు, శ్రీనివాసమంగాపురం వంటి ప్రాంతాల్లో ఇప్పటికే పెళ్లిళ్ల సందడి నెలకొంది. టీటీడీ కళ్యాణ వేదికల ద్వారా తక్కువ ఖర్చుతో, ఆర్భాటం లేకుండా వివాహాలు జరుపుకునే సౌకర్యం కల్పిస్తున్నారు. దీనివల్ల ఎంతోమందికి ఉపాధి కూడా లభిస్తుంది.కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తుంటారు. అందరికి ఆ అద్భుత అవకాశం దక్కదు.. అందుకే తిరుమల శ్రీవారి పాదాల చెంత ఉన్న తిరుపతిని ఒక ప్రముఖ వివాహ వేదికగా (వెడ్డింగ్ డెస్టినేషన్) అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. తిరుచానూరు, శ్రీనివాసమంగాపురంలోనూ పెళ్లిళ్లు అధికంగా జరుగుతున్నాయని.. కొండపై పెళ్లి చేసుకోలేని భక్తులు సమీప ప్రాంతాల్లో వివాహం చేసుకుని ఆ తర్వాత స్వామివారి దర్శనానికి వస్తున్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని తిరుపతిని వివాహాలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు.తిరుచానూరు, తిరుపతి , శ్రీనివాస మంగాపురం, తొండవాడ వంటి ప్రాంతాల్లో పెళ్లిళ్ల సందడి ఉంటుంది. తిరుచానూరులో పెళ్లిళ్లకు ఎంతో గిరాకీ ఉంది. ఇక్కడ 40కి పైగా కల్యాణ మండపాలు అందుబాటులో ఉన్నాయి. పెళ్లిళ్ల సీజన్ వస్తుందంటే చాలు, రెండు మూడు



నెలల ముందే ఈ మండపాలన్నీ బుక్ అయిపోతాయి. తిరుపతి నగరంలో కూడా పెళ్లిళ్ల సందడి కనిపిస్తోంది. ఇక్కడ 20 మండపాలు, 15కు పైగా హోటళ్లలో వివాహాలు జరుగుతున్నాయి. శ్రీనివాస మంగాపురం, తొండవాడ వంటి పరిసర ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యలో మండపాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో తిరుపతిలో స్టార్ హోటళ్లలో పెళ్లిళ్లు చేసుకోవడం బాగా పెరిగింది. ఈ స్టార్ హోటళ్లలో జరిగే పెళ్లిళ్లకు సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుంది.. అది సామాన్యులకు భారం అనే చెప్పాలి.తిరుమలలో టీటీడీ కళ్యాణ వేదికల దగ్గర తక్కువ ఖర్చుతో వివాహాలు చేసుకోవచ్చు. ఎలాంటి హడావిడి లేకుండా పెళ్లిళ్లు చేసుకోవడానికి మండపాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ కల్యాణ వేదికతో పాటు, 20కి పైగా మఠాలు, ఇతర మండపాలు, మరో 15 ప్రత్యేక వేదికలు అందుబాటులో ఉన్నాయి. ఈ వేదికల ద్వారా పెళ్లిళ్ల ఖర్చును అదుపులో ఉంచేందుకు టీటీడీ ప్రయత్నిస్తోంది. సాధారణ రోజుల్లో ఇక్కడ 50కి పైగా వివాహాలు జరుగుతాయి. పవిత్రమైన ముహూర్తాల సమయంలో ఈ సంఖ్య 150 వరకు చేరుకుంటుంది. ఈ సౌకర్యాలను ఉపయోగించుకుని ఎంతోమంది సామాన్యులు తమ పిల్లల వివాహాలను ఆర్భాటం లేకుండా, తక్కువ ఖర్చుతో జరుపుకుంటున్నారు. కాస్త రుసుముతో సామాన్యులకు శ్రీవారి దర్శనం, వసతి కల్పించడంతో పాటు, అడ్వాన్స్ బుకింగ్‌తో పెళ్లి వేదికలు అందుబాటులో ఉంచితే, దీనికి మరింత ఆదరణ లభించే అవకాశం ఉంది.వివాహం కోసం మండపంతో పాటుగా భోజనాలు, డెకరేషన్, భోజనాలు, మంగళవాయిద్యాలు, ఫోటోలు, వీడియోలు, ఎల్ఈడీ, డ్రోన్ , మేకప్, బ్యానర్లు, రవాణా, వేదికలను సిద్ధం చేయాలి. తిరుమల, తిరుపతి, తిరుచానూరు, తిరుపతి పరిసరాల్లో జరిగే పెళ్లిళ్లతో పది వేల మంది వరకు ఉపాధి పొందే అవకాశం ఉంది అంటున్నారు. క్యాటరింగ్, డెకరేషన్, వసతి, రవాణా వంటివి సర్టిఫైడ్ టూరిజం సర్వీసు ప్రొవైడర్ల ద్వారా సేవలు అందజేస్తారు. పెళ్లి చేసుకునే వారి ఇష్టాన్ని బట్టి టీటీడీ కళ్యాణ మండపాలు, దర్శనాన్ని కూడా కల్పిస్తారు. రెండు రోజుల ప్యాకేజీగా ప్లాన్ చేస్తోంది పర్యాటకశాఖ. దీనిపై త్వరలోనే క్లారిటీ వస్తుంది అంటున్నారు.

# రూ.235 కోట్లతో.. 450 పడకలతో కొత్త ఆస్పత్రి నిర్మాణం



హైదరాబాద్:జగిత్యాల పట్టణంలో రూ.235 కోట్లతో 450 పడకల సామర్థ్యంతో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ చేయనున్నారు. ఈ ఆసుపత్రి జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తుందని మంత్రి చెప్పుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి సహకారంతో వైద్య, విద్యా రంగాలకు అధిక నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తి అవుతుంది అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కీలకమైన విద్యా, వైద్య రంగాల్లో రేవంత్ సర్కార్ పలు సంస్కరణలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగా తెలంగాణలో 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల' నిర్మాణం ప్రారంభించిన సంగతి తెలిసిందే. అలాగే పలు జిల్లా కేంద్రాల్లో వందల కోట్ల రూపాయల వ్యయంతో కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేపడుతోంది. ఇందులో భాగంగా జగిత్యాలలో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది.జగిత్యాల పట్టణంలో రూ. 235 కోట్ల వ్యయంతో, 450 పడకల సామర్థ్యంతో కొత్త ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. ఈ క్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఈ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.జగిత్యాలలో నిర్మించబోతున్న ఈ కొత్త ఆసుపత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెస్తుందని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన క్రిటికల్ కేర్ బ్లాక్‌తో ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించవచ్చని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల సహకారంతో వైద్య, విద్యా రంగాలకు అధిక నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.ఈ కొత్త ఆసుపత్రిని జగిత్యాలలో ఇప్పటికే సేవలందిస్తున్న మాతా శిశు కేంద్రం సమీపంలో నిర్మించనున్నారు. ఈ నూతన ఆసుపత్రి భవనం 450 పడకల సామర్థ్యంతో ఉంటుంది. దీనివల్ల జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభంతో అత్యవసర ప్రసూతి శస్త్రచికిత్సలు, డయాలసిస్ సేవలు, మూడు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి వస్తాయి. చల్గల్ వాలాంతరి క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియం కూడా ఏర్పాటు కానున్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.

# గూడ్స్ వాహనాల యజమానులకు ఊరట..



హైదరాబాద్:గూడ్స్ వాహనాల పన్ను విధానంలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇకపై వాహనం కొనుగోలు చేసేటప్పుడే జీవితకాల పన్ను వసూలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కొత్త పన్ను విధానాన్ని త్వరలో అమలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం వల్ల వాహనదారులు ప్రతి మూడు నెలలకోసారి పన్ను చెల్లించే అవసరం ఉండదు. రోడ్లపై ఆర్టీఏ అధికారులు కూడా ఆపరు. అంతేకాకుండా పన్ను ఎగవేతకు కూడా ఈ కొత్త విధానం చెక్ పెడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.సరకు రవాణా వాహనాల పన్ను విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ వాహనాల యజమానులకు ఊరట కల్పించేలా.. పన్ను చెల్లింపు విధానంలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా ఏళ్లుగా ఉన్న త్రైమాసిక పన్ను చెల్లింపు విధానానికి స్వస్తి పలికి.. కొత్త విధానం తీసుకురానున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసిన విషయం తెలిసిందే.కొత్త పన్ను చెల్లింపు విధానం ప్రకారం.. కొత్తగా కొనుగోలు చేసే సరకు రవాణా వాహనాలకు 3 నెలలకోసారి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. వాహనం కొనుగోలు చేసే సమయంలోనే ఒకేసారి జీవితకాల పన్ను వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసం సరికొత్త విధానాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే.. గూడ్స్ వాహనం ధరలో 7.5 శాతాన్ని జీవితకాల పన్ను రూపంలో వసూలు చేస్తారు.కాగా ప్రస్తుతం ఉన్న పన్ను చెల్లింపు విధానం వల్ల పన్ను ఎగవేత ఎక్కువవుతోందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 25 శాతం గూడ్స్ వాహనాలకు పన్నులు చెల్లించడం లేదట. దీంతో వాహనాలు ఆపి పన్నులు గురించి చెక్ చేయాల్సి వస్తోంది. అందుకే వాహనం కొనుగోలు చేసేటప్పుడే ట్యాక్స్ వసూలు చేస్తే.. పన్ను ఎగవేతకు చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పన్ను చెల్లిస్తేనే వాహనం రిజిస్ట్రేషన్ జరిగేలా కొత్త విధానం ఉండనున్నట్లు సమాచారం.గూడ్స్ వాహనాలకు దాదాపు 15 సంతత్సరాల కాలపరిమితి ఉంటుంది. కాలం చెల్లిన వాహనాలను తుక్కు కింద మార్చేయాల్సిందే. అయితే ఈ కాలంలో ప్రతి మూడు నెలలకోసారి పన్నులు కట్టడం వాహనదారులకు భారంగా మారుతోంది. ఒకవేళ పన్ను చెల్లింపు మర్చిపోతే పెనాల్టీలు కూడా చెల్లించాల్సి వస్తోంది. ఇక అధికారులు కూడా వాహనాలను పన్నులు చెల్లించాలని ఆపుతుంటారు. కొత్త ట్యాక్స్ విధానం వల్ల ఈ ఇబ్బందులేవీ ఉండవు.కాగా, పాత వాహనాలకు ఈ కొత్త విధానం వర్తించదు. కొత్తగా కొనుగోలు చేసే గూడ్స్ వాహనాలను మాత్రమే ఈ విధానం కిందకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే ప్రభుత్వానికి వచ్చే జీవిత కాల పన్ను పెరుగుతుంది. అయితే ప్రారంభంలో ఎక్కువగా పన్ను వసూలు అయినా.. తర్వాతి కాలంలో మూడు నెలలకోసారి వచ్చే పన్ను ఆగిపోతుంది. అయినా పన్ను ఎగవేతలకు శాశ్వతంగా చెక్ పడుతుంది.

# మరోసారి తెరపైకి సత్యం కంప్యూటర్ స్కామ్.. 213 మందికి నోటీసులు..

హైదరాబాద్: సుమారు పది సంవత్సరాల తర్వాత మరోసారి.. సత్యం కంప్యూటర్స్ స్కామ్ మళ్ళీ తెరపైకి వచ్చింది. జన్వాడ భూముల వ్యవహారంలో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజుతో పాటు 213 మందికి ఈడీ నోటీసులు జారీ చేసింది. దీంతో రూ.5000 కోట్ల విలువైన 97 ఎకరాల భూముల స్కామ్ వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసు తర్వాతి విచారణను కోర్టు జనవరి 27కి వేసింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలుగు చూసిన సత్యం కంప్యూటర్ స్కామ్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ క్రమంలో తాజాగా మరోసారి సత్యం కంప్యూటర్స్ స్కామ్ తెరమీదకు వచ్చింది. ఈ కేసులో భాగమైన జన్వాడ భూముల వ్యవహారానికి సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. జన్వాడ భూముల వ్యవహారంలో ఈడీ ప్రత్యేక కోర్టు.. సత్యం రామలింగరాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి తాజాగా నోటీసులు జారీ చేసింది.ఈ వ్యవహారంలో ఈడీకి కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 27కి వాయిదా వేసింది. దీంతో రూ. 5000 కోట్ల విలువైన 97 ఎకరాల భూముల స్కామ్ వెలుగులోకి వచ్చే అవకాశం ఏర్పడింది.హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న ఈ జన్వాడ భూముల కుంభకోణానికి సంబంధించి ఈడీ 2014లోనే కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి ఈ కేసు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో కేసులో ఏ-153 శతభిష కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్న తన స్టేట్‌మెంట్‌ను సాక్షిగా రికార్డ్ చేయాలంటూ ఏ-12 అభినవ్ అల్లడి అనే వ్యక్తి ఈ మధ్యే ఈడీ కోర్టులో పిటిషన్ వేశారు. జన్వాడ భూముల వ్యవహారంలో అసలేం జరిగిందో చెప్పడానికి తనకు అవకాశం ఇవ్వండి అంటూ శతభిష కంపెనీ సిబ్బంది ముందుకు రావడం సంచలనం సృష్టించింది.సత్యం



కంప్యూటర్స్ స్కామ్ ద్వారా వచ్చిన డబ్బులో ఎక్కువ భాగాన్ని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద పెద్ద స్థిరాస్తుల కొనుగోలుకు మళ్లించారని అభినవ్ ఆరోపించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన ఈడీ స్పెషల్ కోర్టు.. జన్వాడ భూముల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రామలింగరాజు, తేజ రాజు, నందిని రాజులతో పాటు 213 మందికి నోటీసులు జారీ చేసింది. దీనిపై సమాధానం చెప్పాలని ఆదేశించింది.జన్వాడ కేసులో ఈడీ అనేక అక్రమ లావాదేవీలను గమనించిందని తెలిపిన అభినవ్.. జన్వాడ గ్రామంలోని భూములతో సహా కొన్ని ఆస్తులను తమ విచారణలో సరిగ్గా పరిశీలించలేదని వాదించారు. జన్వాడలోని సర్వే నంబర్ 311/1, అకౌంట్ నంబర్ 60699 లో సుమారు 3.1 ఎకరాల భూమి, అలాగే సర్వే నంబర్ 306 నుండి 316 వరకు ఉన్న విస్తారమైన భూములను, సత్యం కంప్యూటర్స్ తో సంబంధం ఉన్న శతభిష కంపెనీ, దాని డైరెక్టర్లు చట్టబద్ధమైన లావాదేవీల ముసుగులో మోసపూరితంగా కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. ఈ సర్వే నంబర్లలోని మొత్తం 90 ఎకరాల భూమి విలువ ప్రస్తుతం రూ. 5వేల కోట్లకు పైనే ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.ఈ వ్యవహారంలో నిందితులు.. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై, రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు. బినామీ లావాదేవీల ద్వారా నేరానికి సంబంధించిన డబ్బును మళ్లించి భారీ మొత్తంతో అనేక అక్రమ భూ బదిలీలు జరిపారని పిటిషనర్ ఆరోపించారు. జన్వాడ భూముల లావాదేవీల్లో నకిలీ, కల్పిత మ్యుటేషన్లు జరిగినట్లు తెలిపారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం, ఈ భూములను నేరానికి సంబంధించిన ఆస్తులుగా గుర్తించాల్సి ఉండగా.. కావాలనే కుట్రపూరితంగా అలా చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.అసలు యజమానులతో తాను ఒప్పందాలు చేసుకుని పెద్ద మొత్తంలో చెల్లించానని.. అందువల్ల తాను కూడా ఈ మోసంలో బాధితుడినేనని పిటిషనర్ పేర్కొన్నారు. తన సాక్ష్యాన్ని రికార్డు చేయాలని కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విన్న కోర్టు.. సంబంధిత ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27కి వాయిదా వేసింది.

### సత్యం స్కామ్

2009కి ముందు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లతో తిరుగులేని ఐటీ శక్తిగా సత్యం కంప్యూటర్స్ ఎదిగింది. అమెరికాలో లిస్టెడ్ కంపెనీగా నమోదైంది. ఇలా ఉండగానే రామలింగరాజు షేర్ల ధరను పెంచి.. తప్పుడు బ్యాంక్ స్టేట్‌మెంట్లతో భారీ స్కామ్‌కు తెరతీశారు. దీంతో 2009లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసులో రామలింగరాజుతో పాటు మరికొందరికి జైలు శిక్ష, జరిమానా విధించారు.

# కొత్తగా మరో రైల్వే లైన్.. చెన్నై వెళ్లేవారికి ఊరట.. త్వరగా వెళ్లొచ్చు, సమయం ఆదా

అమరావతి : ఏపీలో కొత్త రైల్వే లైన్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను వేగవంతం చేసేందుకు చెన్నై-రేణిగుంట మార్గంలో అరక్కోణం వరకు కొత్త ట్రాక్‌లు వేయనున్నారు. ప్రస్తుతం సింగిల్ ట్రాక్ సమస్యతో సరుకు రవాణా, ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విస్తరణతో ప్రయాణ సమయం తగ్గి, యూనిట్ రైళ్లు, భవిష్యత్తులో బుల్లెట్ రైళ్లు కూడా నడిపేందుకు మార్గం సుగమం కానుంది.ఏపీలో కొత్త రైల్వే లైన్లకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయి. అలాగే మరికొన్ని కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను వేగవంతం చేసేందుకు కేంద్రం కొత్త రైల్వే లైన్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ క్రమంలో చెన్నై-రేణిగుంట, రేణిగుంట-చెన్నై మార్గంలో అరక్కోణం వరకు కొత్త ట్రాక్‌లు వేయనున్నారు. ఈ పనులు పూర్తయితే, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.ప్రస్తుతం, చెన్నై-రేణిగుంట, రేణిగుంట-చెన్నై మార్గంలో అరక్కోణం వరకు కొత్త ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనుల్లో భాగంగా ఇప్పటికే రెండు లైన్లలోనూ విద్యుత్ లైన్ల ఏర్పాటు వేగంగా జరుగుతోంది. ఈ విద్యుత్ లైన్ల పనులు పూర్తయిన వెంటనే, సదరన్ రైల్వేస్ (దక్షిణ రైల్వే, చెన్నై) కొత్త ట్రాక్‌లను నిర్మించడానికి సిద్ధంగా ఉంది. ఈ కొత్త లైన్ల ఏర్పాటుతో హైదరాబాద్ నుండి చెన్నైకి ప్రయాణం మరింత వేగంగా, సులభంగా మారుతుంది. ఈ ప్రాజెక్ట్‌తో దేశంలోని రెండు ముఖ్యమైన నగరాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది.ప్రస్తుతం రేణిగుంట నుంచి చెన్నై వరకు, అలాగే చెన్నై నుంచి రేణిగుంట వరకు వెళ్లే మార్గంలో అరక్కోణం వరకు మాత్రమే మూడు, నాలుగు రైల్వే లైన్లు అందుబాటులో ఉన్నాయి. అయితే, మిగిలిన 43 కిలోమీటర్ల దూరం సింగిల్ ట్రాక్‌తోనే ఉంది. దీనివల్ల సరుకు రవాణా చేసే గూడ్స్ రైళ్లు, ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒకదానికొకటి దారి ఇవ్వడానికి ఇబ్బందులు పడుతున్నాయి. ఇది రైళ్ల రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది. ఇంకా, చెన్నై నుంచి రేణిగుంట వరకు యూనిట్ రైళ్లను నడపాలనే ప్రతిపాదన చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. ఈ యూనిట్ రైళ్లు అంటే ఒకేసారి ఎక్కువ సంఖ్యలో సరుకులను తరలించే ప్రత్యేక రైళ్లు.ఈ కొత్త ట్రాక్‌ల నిర్మాణం పూర్తయితే, ఈ యూనిట్ రైళ్లను కూడా సులభంగా నడపవచ్చు. ఈ విస్తరణ పనులు పూర్తయితే, ప్రయాణికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది. రైళ్లు ఆలస్యం కాకుండా సకాలంలో గమ్యస్థానాలకు చేరుకుంటాయి. గూడ్స్ రవాణా కూడా వేగవంతం అవుతుంది. మొత్తం మీద, ఈ రైల్వే ట్రాక్‌ల విస్తరణ రేణిగుంట-చెన్నై మార్గంలో రైల్వే వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.భవిష్యత్తులో



బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కొత్త ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు యోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన డీపీఆర్ కూడా సిద్ధం చేశారు. వచ్చే బడ్జెట్‌లో ఈ కొత్త లైన్ల నిర్మాణానికి నిధులు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కొత్త ట్రాక్‌ల ఏర్పాటుతో దేశంలో రైల్వే ప్రయాణ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.

# సచివాలయ ఉద్యోగిని విజయకుమారి మరణం చుట్టూ వివాదం.. కారణం ఏంటో చెప్పిన ప్రభుత్వం

అమరావతి :కడపలో సచివాలయ ఉద్యోగి విజయకుమారి మృతిపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. అధికారుల ఒత్తిడితో కాకుండా, ఆమె గత ఆరేళ్లుగా గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారని, వైద్యుల సూచనల మేరకు ఇంటికి దగ్గరగా బదిలీ చేశారని వివరించింది. విజయ కుమారి అనారోగ్యంతోనే మరణించారని, తప్పుడు ప్రచారం చేయొద్దని సూచించారు. ఈ నెల 18న విజయ కుమారి ప్రాణాలు కోల్పోయారు.కడపలో సచివాలయ ఉద్యోగి విజయకుమారి చనిపోయారు. నగరంలోని 27/2 గౌస్ నగర్ సచివాలయంలో పనిచేస్తున్నారు. ఈ నెల 17న మధ్యాహ్నం పాత కడప యూపీహెచ్‌సీలో విజయకుమారి విధి నిర్వహణలో ఉన్నారు. ఆమె ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఊపిరి ఆడడం లేదని చెప్పారు. అలా ఆమె కళ్లు మూసుకుని ఒరిగిపోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.. తల్లి మరణంతో వారిద్దరు తీవ్ర విషాదంలో ఉన్నారు. విజయకుమారి మరణానికి అధికారుల ఒత్తిడే కారణమని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆమె మరణంపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది.'సచివాలయ ఉద్యోగిని జి. విజయకుమారి మృతిపై అసత్య ప్రచారాలు - వాస్తవాలు. వైఎస్సార్ కడప జిల్లాలో హెల్త్ సెక్రటరీ జి. విజయకుమారి గారు అధికారుల వేధింపులు, పని ఒత్తిడి కారణంగా మరణించారని



జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దర్యాప్తు నివేదిక మరియు ఆసుపత్రి వైద్య రికార్డుల ప్రకారం, ఆమె మరణానికి అసలు కారణం గత ఆరు సంవత్సరాలుగా ఆమె వేధిస్తున్న దీర్ఘకాలిక గుండె మరియు ఊపిరితిత్తుల సంబంధిత అనారోగ్యం' అన్నారు.'విజయకుమారి గారు 'క్రానిక్ పల్మనరీ థ్రోంబోఎంబోలిజం' (ఊపిరితిత్తుల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం) మరియు 'పల్మనరీ హైపర్‌టెన్షన్' వంటి ప్రాణాంతక సమస్యలతో బాధపడుతున్నారు. ఈ తీవ్రమైన అనారోగ్యం కారణంగా ఆమె హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ మరియు బెంగళూరులోని సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజీలో నిరంతరం చికిత్స పొందుతున్నారు. జూన్ 2024లో ఆమె ఊపిరితిత్తుల సమస్యల వల్లే బెంగళూరులోని ఆసుపత్రి ఐసీయూలో కూడా చికిత్స పొందారు. సెప్టెంబర్ 2025లో వైద్యులు ఆమెను ఎటువంటి కష్టతరమైన పనులు చేయకూడదని హెచ్చరించారు' అని వివరించారు.'ఆమె అనారోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, మానవతా దృక్పథంతో ఆమె కోరిక మేరకు తన ఇంటికి సమీపంలో ఉండే గౌస్ నగర్ సచివాలయానికి డిప్యుటేషన్‌పై బదిలీ చేసింది. సంక్రాంతి సెలవుల తర్వాత సచివాలయాలు జనవరి 17, 2026 శనివారం నాడు మాత్రమే పునఃప్రారంభమయ్యాయి. ఆ రోజున ఎటువంటి సమీక్షా సమావేశాలు గానీ, పని ఒత్తిడి గానీ లేదని అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి' అని చెప్పుకొచ్చారు. 'జనవరి 18, 2026 తెల్లవారుజామున ఆమెకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఆమె నివాసానికి చేరుకునే సమయానికే ఆమె ప్రాణాలు విడిచినట్లు ధృవీకరించారు. కావున, సహజమైన అనారోగ్య కారణాల వల్ల జరిగిన ఈ మరణాన్ని ప్రభుత్వ వేధింపుల వల్ల జరిగిందని తప్పుడు ప్రచారం చేయడం తగదు. విజయకుమారి గారి మృతి ఆమెకున్న దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల వల్ల సంభవించిన అకాల మరణం మాత్రమే' అంటూ ట్వీట్ చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Trump To Be Impeached: 80% Chance Of Happening?




Donald Trump is turning out to be one of the most controversial and impulsive chief minister in the history of United States and this is coming at a cost. He has already accumulated a lot of negative reaction from the common public, and the repercussions are being felt now. Speculation around the 2026 US midterm elections has intensified after reports suggested that Democrats could pursue impeachment proceedings against President Donald Trump if they regain control of Congress.Some political narratives have gone further, claiming Democrats would also target Vice President JD Vance. However, there is currently no official or unified Democratic plan confirming such a move. The discussion largely stems from recent comments by Trump himself and warnings from Republican leaders, who argue that a Democratic victory would open the door to aggressive investigations and impeachment efforts.Democratic leaders, on the other hand, have publicly focused their messaging on issues like inflation, healthcare, and governance, while keeping their stance on impeachment deliberately noncommittal.Adding fuel to the debate are prediction markets. According to Polymarket, Democrats are currently being given close to an 80 percent chance of winning the 2026 midterms and reclaiming the House of Representatives. These odds reflect trader sentiment and expectations, not confirmed political outcomes or policy decisions.It is also important to note that impeachment is only one step in a long constitutional process. Even if the House were to approve impeachment articles, removal from office would require a two thirds majority vote in the Senate, a threshold that has historically been difficult to achieve. For now, talk of impeaching Trump and Vance remains political speculation rather than an established Democratic strategy, with the 2026 elections still a long way off.

# Massive Traffic @ Vijayawada-Hyd Highways!



Generally, during the Sankranti festival season, we see a lot of traffic moment along the highway, connecting Hyderabad and Vijayawada. The same happens to be the case, even now as a massive traffic scenario is being observed between the two cities. Heavy traffic congestion was witnessed on the Vijayawada Hyderabad highway as a large number of people travelled from rural areas towards cities. The sudden increase in vehicle movement led to long queues at several points, causing delays and inconvenience to commuters. Chityala emerged as one of the worst affected stretches, with vehicles lining up for long distances and moving at a very slow pace.Passengers reported that cars buses and goods vehicles were crawling for hours, especially during peak travel time. Many travelers said the journey took much longer than usual due to traffic bottlenecks and lack of smooth flow. Authorities were forced to intervene as the congestion continued to build up through the day.To ease the situation, traffic police diverted vehicles from Chityala towards Bhuvanagiri. This diversion was implemented to reduce pressure on the main highway and ensure at least partial relief for stranded commuters. While the diversion helped to an extent, slow movement was still reported on alternate routes due to the sudden inflow of vehicles.Officials stated that the rush was mainly due to people returning to cities after visiting their native villages for personal and seasonal reasons. They advised travelers to plan their journeys carefully and follow traffic updates. Commuters have been urged to remain patient and cooperate with traffic personnel until the situation returns to normal.

# Want US Visa? Be Ready To Pay $15K Bond!



It is already known that the United States authorities had imposed a permanent visa freeze on 75 countries. It is being established that the United States authorities are taking additional measures to keep away the migrants.Starting January 21, 2026, Bangladeshi nationals approved for US B1 or B2 visas will be required to pay a security bond that can go up to 15,000 dollars. The new rule applies to business and tourist visas issued on or after the effective date and is aimed at ensuring visitors strictly follow visa conditions during their stay in the United States.According to officials, the bond will be collected only after a visa is approved. Applicants who already hold a valid B1 or B2 visa issued before January 21, 2026, are exempt from the requirement and can continue to travel under existing rules.US authorities have issued a clear warning against paying any bond amount in advance. Payments made before the visa interview do not increase the chances of approval and are not refundable. Applicants are also being cautioned against third party websites or agents claiming to facilitate bond payments, as several such platforms could be scams.The bond will be returned once the traveler complies with all visa terms, including leaving the US within the permitted period.For now, this regulation will be in effect only for Bangladeshi individuals, and it has to be seen if this would be extended to other countries, including India.

# Shocker: 2 Telugu Techies Die After Drinking 19 Beers!

The Sankranti festival brings together friends and family members at their hometowns and is celebrated with great joy. But the Sankranthi has spurred tragedy into the lives of two Telugu software employees who died due to excessive alcohol consumption.Let us have a look at the tragic story involving to Telugu software engineers from Chittoor district who died while competing to drink 19 beers in a fateful competition.Going into the story, on the occasion Sankranthi festival, six young men held a party in Bandavaddipalli village in Chittoor district. Two of them, Avalakunta Manikumar (34) and Vemula Pushparaj (26), competed to drink beer, consuming 19 bottles between 3 PM and 7:30 PM.Due to excessive beer consumption, they suffered from dehydration and Manikimar died while being transported to the hospital, and Pushparaj died while undergoing treatment.The other four, Avalakunta Shravan Kumar (23), Pasupuleti Shivamani (21), Avalakunta Venugopal (20), and Kotakonda Abhishek (18), who drank less beer, are fine. The two individuals who took part in the



drinking competition and consumed 19 beers had died due to abusive alcohol exposure.This horrifying incident has now grabbed the attention on social media, and it also advocates the need for responsible alcohol consumption amongst the general public.

# CBI Grills Thalapathy Vijay: What's Happening Next?



The central bureau of investigation has started to investigate Tamil superstar Thalapathy Vijay in connection with the earlier Karur stampede which claimed 41 lives at his rally. Now let us have a look at the latest update that is provided by Vijay's political party.TVK leader Nirmal Kumar has stated that there will be no further questioning of party chief Vijay in connection with the Karur case, putting an end to speculation surrounding the matter. Addressing the media, Kumar said the clarification was based on information shared by Central Bureau of Investigation officials themselves.He explained that Vijay had already been examined by the CBI over two separate days, January 12 and January 19. According to Kumar, the questioning was detailed and covered all aspects the investigators wanted to clarify. He stressed that the agency is satisfied with the responses given and has not indicated any need for additional summons.Nirmal Kumar also strongly rejected rumours circulating on social media and in some sections of the public discourse about Vijay's possible arrest. He termed these claims as completely false and misleading. He further dismissed talk of a charge sheet being prepared against Vijay, saying there is no such development in the case at present.The TVK leader accused certain groups of deliberately spreading misinformation to create confusion and damage the party's image. He urged people not to believe unverified reports and said the party remains confident that the truth will come out.Kumar reiterated that Vijay has cooperated fully with the investigation and has nothing to hide. He added that TVK will continue its political activities as planned and will not be distracted by baseless rumours.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# American Lady Harassed By Indian In Metro: What Happened?



The volume of the American population travelling to India for travel purposes is already low. And now we have shocking incidents happening, which could further keep the American population away from India due to the antisocial behaviour.Incidentally, an American woman visiting India has alleged that she was s*xually harassed on the Delhi Metro, an incident that has sparked widespread discussion on women's safety in public spaces.According to her account, the incident occurred when a teenage boy asked for a photograph while travelling with his family. After she agreed, the boy allegedly put his arm around her shoulder and then touched her inappropriately. The woman said she immediately confronted him and pushed him away.She further claimed that the boy's family members defended his behaviour, stating that she had overreacted and attempting to justify his actions. The response, she said, added to her distress and left her shocked.The incident came to light after an Indian origin academic based in the United States shared her experience on social media. The post quickly went viral, drawing strong reactions online. Several users condemned the alleged harassment and criticised the family's response, while others called for greater awareness about consent and respectful conduct in public spaces.The woman stated that the experience overshadowed her visit to India, during which she was frequently approached for selfies. She reportedly said the incident may influence her decision to return to the country in the future. As of now, there has been no official confirmation of a police complaint or response from authorities regarding the incident.

# Trump Taking Over Greenland: What's RGV Verdict?



Highly controversial Telugu filmmaker Ram Gopal Varma has his opinions on global matters and he is back at it again now. He has delivered his verdict on the ongoing conflict between Donald Trump and the Greenland takeover.Reacting on this matter, Verma used Indian actors and metaphors to describe the situation involving the United States, president and his takeover of Greenland. Greenlanders protesting American takeover is like the employees of a small tiny company resisting Mukesh Ambani taking over. A tiny population with no army, no capital dominance is already dependent, whether it admits it or not, Varma stated by using Indian relevant examples.So the question is not: "Do we stay sovereign?" It's actually: "Who do we depend on, and on what terms?"Reality is that languages die when kids migrate, traditions vanish when livelihoods disappear and the so called identity collapses when youth see a better future which explains everyone wanting to go to U SIf a takeover gives higher income, better education, better healthcare and better security, then resisting is like employees rejecting a buyout because they're emotionally attached to the past instead of seeing it as an additional strength for the future. Whether they will say or not , if not their leaders , majority of the countries people will want to be a part of America, he concluded. It is evident that RGV thinks the American takeover of Greenland is inevitable and it's only the conscious choice of Greenlanders to decide which side they will be on when it happens.

# Viral Video Kills Man: FIR Filed On Culprit Lady!

It is already known that a horrifying incident happened in Kerala, where an innocent man committed suicide after a video shared by a girl in a bus seemingly depicting him in bad light went viral.The tragic incident in Kerala has sparked a fresh debate on social media accountability and mental health, after police registered an FIR against a woman in connection with a man's suicide in Kozhikode district. According to police sources, the woman had earlier recorded a video on a public bus, accusing a fellow passenger, Deepak, of behaving in an inappropriate manner. The clip was later uploaded on social media and soon went viral, attracting widespread attention and public reaction. Family members of Deepak allege that the online circulation of the video subjected him to severe humiliation and emotional distress.Days after the video spread across platforms, Deepak was found dead at his residence. Police confirmed that he died by suicide. Initially, the case was registered as an unnatural death. However, following a complaint from the deceased man's family, the Kozhikode Medical College Police Station registered a fresh case against the woman, citing charges related to abetment to suicide.The police have stated that the investigation will examine



whether the act of recording and publicly sharing the video directly contributed to the mental pressure faced by the deceased. Statements from witnesses, family members and technical evidence related to the social media post are being collected as part of the probe. The incident has triggered mixed reactions, with discussions emerging around the responsible use of social media, due process of law and the serious psychological impact of online public shaming.

# New Trend: If You're This Age In IT, Get Ready For Layoffs!




The Indian working community associated with the IT sector has been living under extreme fear due to the ongoing layoffs as major companies have started to fire employees at an aggravated rate.A growing concern is emerging in the corporate sector as professionals around the age of 40 are increasingly facing job insecurity and layoffs. Despite having more than a decade of experience, many mid career employees are finding themselves pushed out as companies look to cut costs and restructure teams.Industry observers say that workers in this age group are often viewed as expensive due to higher salaries and long term benefits. As a result, organizations are choosing younger employees who are willing to work for lower pay. This shift has made it difficult for experienced professionals to find new opportunities after losing their jobs.Several affected employees have shared that recruiters frequently label them as over qualified during interviews. While their skills and experience remain strong, companies hesitate to hire them, fearing higher expectations and compensation demands.This has left many professionals struggling financially and emotionally, especially those with family responsibilities and ongoing loans.Experts warn that ignoring experienced talent could hurt companies in the long run. Senior employees bring stability, leadership, and problem solving skills that cannot be easily replaced. They urge organizations to create balanced teams that value both experience and young talent. The issue highlights the urgent need for fair hiring practices and better job security for mid career professionals in the corporate world.


# What's The New Joint Couple Taxation In India?

It is already known that the Indian administration has been taking some pretty strong measures with regard to taxation policies and they are back on the job now.The latest developments are suggesting that the income tax department has started to enforce a new joint taxation scheme that would change the course of the Indian taxation policy.In this context, the government and the finance Ministry are reportedly proposing a new "Couple Tax" that would enhance the scenario and benefit the married couples in the country.The "Couple Tax" refers to a proposed joint income tax filing option for married couples in India's Budget 2026, allowing combined returns to double exemptions upto ?8 lakh and reduce tax burdens, especially for single-income families. It's not a new tax but optional relief.The idea originates from the Institute of Chartered Accountants of India (ICAI) in their pre-Budget submission.Joint taxation merges a married couple's incomes into a single tax return, unlike India's current individual filing system where each spouse is taxed separately on personal earnings.In joint taxation, a single-earning couple's income could be split or averaged, potentially pushing parts into lower tax slabs 0-30%. This reduces overall tax as opposed to individual filing where all income falls under the earner's slabs. Deductions like HRA or insurance might also double, saving 5-15% on taxes for mid-income families.



రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665







# టీమిండియాలో అతను మరో హార్దిక్ పాండ్యా: ఇర్ఫాన్ పఠాన్



టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిపై మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు కురిపించాడు. జట్టులో అతను మరో హార్దిక్ పాండ్యా అవుతాడని కొనియాడాడు. న్యూజిలాండ్‌తో ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో నితీష్ కుమార్ రెడ్డి హాఫ్ సెంచరీతో రాణించాడు. విరాట్ కోహ్లితో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. బౌలింగ్‌లో వికెట్లు తీయనప్పటికీ గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడినా.. నితీష్ కుమార్ రెడ్డి ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తుంది. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో నితీష్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇస్తామని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఇర్ఫాన్ పఠాన్ సైతం నితీష్ కుమార్ రెడ్డికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలని సూచించాడు. 'నితీష్ కుమార్ రెడ్డి సానుకూల ఆటను కనబరిచాడు. హాఫ్ సెంచరీతో రాణించాడు. వాషింగ్టన్ సుందర్ గాయపడటంతో రాజ్‌కోట్‌లో నితీష్ రెడ్డికి అవకాశం దక్కింది. అయితే అతన్ని తొలి మ్యాచ్ నుంచే తుది జట్టులో ఆడించాల్సింది. నితీష్ రెడ్డి పెద్ద షాట్లు ఆడటంతో పాటు స్పిన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అద్భుతంగా స్ట్రైక్ రొటేట్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో కీలక భాగస్వామ్యాల్లో భాగమయ్యాడు. అతడు మరో రాహుల్ ద్రవిడ్: సునీల్ గవాస్కర్ అతడు మరో రాహుల్ ద్రవిడ్: సునీల్ గవాస్కర్చాలా అలవోకగా భారీ షాట్స్ ఆడుతున్నాడు. అది పుల్ షాట్ అయినా.. స్ట్రైట్ షాట్ అయినా చాలా ఈజీగా బాదుతున్నాడు. అతని బౌలింగ్ విధానం కూడా అద్భుతంగా ఉంది. గంటకు 135 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించాడు. ఇది మంచి స్పీడ్. హార్దిక్ పాండ్యాకు ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌గా కనిపిస్తున్నాడు. కొన్ని మ్యాచ్‌ల్లో విఫలమైనా.. అతనికి టీమ్‌మేనేజ్‌మెంట్ అండగా ఉండాలి. అప్పుడే అతను గొప్ప ఆల్‌రౌండర్‌గా మారుతాడు.'అని టీమ్‌మేనేజ్‌మెంట్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు. నితీష్ కుమార్ రెడ్డి 2024లో భారత్ తరఫున టీ20, టెస్ట్ ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్‌లో అతను సెంచరీ బాది అందర్నీ ఆకట్టుకున్నాడు. వన్డేల్లో 4 మ్యాచ్‌లు ఆడి 33.33 సగటుతో పాటు హాఫ్ సెంచరీతో 100 పరుగులు చేశాడు. 10 టెస్ట్‌ల్లో 26.40 సగటుతో 396 పరరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ ఉండగా.. బౌలింగ్‌లో 8 వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇండోర్ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ 41 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. విరాట్ కోహ్లి శతకం చెలరేగినా.. హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది.

# అందుకే రిటైర్మెంట్ ప్రకటించా: సైనా నెహ్వాల్

భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆటకు వీడ్కోలు పలికింది. గత రెండేళ్లుగా ఆటకు దూరంగా ఉన్న ఈ హైదరాబాద్ స్టార్.. సోమవారం తన రిటైర్మెంట్ విషయాన్ని ఖరారు చేసింది. మోకాళ్ల సమస్యే తన వీడ్కోలు నిర్ణయానికి ప్రధాన కారణమని తెలిపింది. రిటైరవుతున్నట్లు లాంఛనంగా ప్రకటించడం అవసరమని తాను భావించలేదని పేర్కొంది. భారత మహిళల బ్యాడ్మింటన్?లో ఎన్నో అత్యుత్తమ విజయాలు సాధించి మార్గదర్శిగా నిలిచిన సైనా నెహ్వా.. ఓ పాడ్?కాస్ట్ ఇంటర్వ్యూలో తన నిర్ణయాన్ని వెల్లడించింది.'రెండేళ్ల కిందటే నేను ఆడటం మానేశా. నా అంతట నేను ఆటలోకి వచ్చా.. నా అంతట నేను నిష్క్రమిస్తున్నా. అందుకే ప్రత్యేకంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు చెప్పడం అవసరం లేదనుకున్నా. ఇంకెంత మాత్రం ఆడగలిగే సామర్థ్యం లేనప్పుడు కథ ముగిసనట్లే. మరేం పర్వాలేదు'అని సైనా చెప్పుకొచ్చింది. చైనా ఆధిపత్యానికి గండి కొట్టి అత్యున్నత శిఖరాలకు చేరిన సైనా.. 2012 లండన్? ఒలింపిక్స్?లో కాంస్యం గెలిచి ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్?గా చరిత్ర సృష్టించింది. 2008లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్?గా నిలిచి తన సత్తాను ప్రపంచానికి చాటిన సైనా.. 2009లో బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్ గెలిచి ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్?గా రికార్డ్ సాధించింది. ఇండోనేసియా, సింగపూర్, స్విస్ ఓపెన్లలోనూ విజేతగా నిలిచింది. సైనా కెరీర్?లో 10 సూపర్ సిరీస్, 10 గ్రాండ్?ప్రి టైటిళ్లు ఉన్నాయి. 2014లో ఆసియా క్రీడల్లో కాంస్యం, 2015లో ప్రపంచ ఛాంపియన్?షిప్, ఆల్ ఇంగ్లండ్ టోర్నీలో రన్నరప్?గా నిలిచింది. అదే ఏడాది వరల్డ్ నెంబర్ వన్ ర్యాంక్ అందుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా ప్లేయర్?గా నిలిచింది. 2017 వరల్డ్ ఛాంపియన్?షిప్?లో బ్రాంజ్ మెడల్ సాధించిన సైనా.. 2018 ఆసియా క్రీడల్లో కాంస్య పతకం అందుకుంది. సైనాను కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డ్(2009), ఖేల్ రత్న(2010) అవార్డులతో సత్కరించింది. 2023లో చివరగా సైనా కోర్టులో కనిపించింది. ఆ తర్వాత గాయాలతో ఆటకు దూరమైంది.

# సంక్రాంతి కలెక్షన్స్.. నమ్మలా వద్దా?




సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద ఈసారి ఐదు సినిమాల మధ్య గట్టి పోటీ కనిపించింది. అయితే థియేటర్ల వద్ద సందడి ఎంత ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం కలెక్షన్ల పోస్టర్ల చుట్టూ పెద్ద చర్చ జరుగుతోంది. ది రాజాసాబ్, మెగాస్టార్ మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు మేకర్స్ మాత్రమే నంబర్లతో పోస్టర్లు వదులుతుంటే, మిగిలిన వారు మాత్రం సైలెంట్‌గా ఉన్నారు. నారీ నారీ నడుమ మురారి నిర్మాత అనిల్ సుంకర కేవలం రిపోర్ట్స్‌ను రీట్వీట్ చేస్తూ సరిపెడుతుంటే, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీమ్ అసలు నంబర్ల జోలికే వెళ్లడం లేదు. సంక్రాంతి సినిమాల కలెక్షన్లు కొన్ని ఒరిజినల్ నెంబర్లకు అటు ఇటుగా దగ్గరగానే ఉన్నాయి. మరికొన్ని పోస్టర్స్ గురించి రకరకాల కామెంట్స్ వస్తున్నాయి. వాస్తవానికి ఈ కలెక్షన్ల పోస్టర్లు అనేవి కేవలం సినిమా మీద ఒక బజ్ క్రియేట్ చేయడానికి, ఫ్యాన్స్ మధ్య ఒక హడావుడి చేయడానికి మాత్రమేననేది ఇండస్ట్రీలో ఓపెన్ సీక్రెట్. పోస్టర్లపై వేసే నంబర్లు ప్రేక్షకుల కంటే ఎక్కువగా ఫ్యాన్స్ ఈగోను సంతృప్తి పరచడానికే ఉంటాయని గతంలోనే కొందరు ప్రముఖ నిర్మాతలు, బహిరంగంగానే చెప్పారు. అబద్ధమని తెలిసినా, ఆ నంబర్లతో వచ్చే హైప్ సినిమా బిజినెస్‌కు హెల్ప్ అవుతుందనేది వారి నమ్మకం. కొందరు దర్శకులు, హీరోలు మొదట్లో తాము ఇలాంటి ఫేక్ నంబర్ల పోస్టర్లు వేయమని చెప్పినా, ఆ తర్వాత మళ్ళీ అదే రూట్‌లోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. నిర్మాతలకు ఇష్టం లేకపోయినా, పక్కన ఉన్న పెద్ద సినిమాలతో పోటీ పడలేక ఇలాంటి హడావుడి చేయక తప్పడం లేదనే కామెంట్స్ కూడా వచ్చాయి. ముఖ్యంగా టాక్ కొంచెం అటు ఇటుగా ఉన్న సినిమాలకు, జనాన్ని థియేటర్లకు రప్పించడానికి ఈ కలెక్షన్ల పోస్టర్లు ఒక మార్కెటింగ్ టూల్‌లా మారిపోయాయి. ఏ ఒక సినిమాకు సంబంధించి అక్యురేట్ నంబర్లు అనేవి కేవలం ఆ నిర్మాతకు మాత్రమే తెలుస్తాయి. వాళ్ళు నేరుగా అఫీషియల్ డేటాను బయట పెట్టరు కాబట్టి, ఫ్యాన్స్ తమకు నచ్చిన లెక్కలను ప్రచారం చేసుకుంటున్నారు. ఫలితంగా అసలైన కలెక్షన్స్ ఏంటి అనే విషయం కంటే, ఏ సినిమా పోస్టర్ మీద పెద్ద నంబర్ ఉంది అనేదే హైలెట్ అవుతోంది. ఈ సంక్రాంతికి సక్సెస్ పరంగా మంచి వసూళ్లు అయితే వచ్చాయి కానీ, పోస్టర్లపై ఉన్న నంబర్లు వంద శాతం వాస్తవం అని నమ్మడం కష్టమే.

# రెడ్ చీరలో ఘాటు అందాలు ఒలకబోస్తున్న సారా అర్జున్!

ఒకప్పుడు ముద్దు ముద్దు మాటలతో.. అమాయకపు మోముతో చూడగానే మనసుకు హత్తుకునేలా అందరినీ ఆకర్షించింది సారా అర్జున్. తమిళ్లో విక్రమ్ హీరోగా నటించిన 'ధైవ తిరుమల్' అనే చిత్రం ద్వారా చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఇదే చిత్రాన్ని తెలుగులో 'నాన్న' పేరిట రిలీజ్ చేసి.. ఇటు తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయింది ఈ చిన్నారి. తన అద్భుతమైన నటనతో తెలుగు, హిందీ, మలయాళం, తమిళ్ భాష చిత్రాలలో బాలనటిగా అనేక సినిమాలు చేసి మెప్పించింది. 2015లో 'దాగుడుమూత దండాకోర్ ' అనే సినిమాలో రాజేంద్రప్రసాద్ మనవరాలిగా మరో అద్భుతమైన పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గర అయింది సారా అర్జున్. అలాంటి ఈమె కొంతకాలం తర్వాత ప్రముఖ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో పొన్నియన్ సెల్వన్ 1&2 చిత్రాలతో నటిగా కెరియర్ ను ఆరంభించింది. ముఖ్యంగా ఈ సినిమాలో ఐశ్వర్యరాయ్ యుక్త వయసు పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. అలాంటి ఈమె తాజాగా రణవీర్ సింగ్ హీరోగా.. ప్రముఖ హీరోయిన్ యామి గౌతమ్ భర్త, ప్రముఖ దర్శకుడు ఆదిత్యధార్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్' సినిమా ద్వారా కథానాయికగా తొలిసారి నటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతేకాదు ఇందులో తన మెస్మరైజింగ్ పర్ఫామెన్స్ చూసి, ఆ చిన్నారి ఈమేనా అంటూ అందరూ నోరెళ్ళబెట్టేలా చేసింది. ముఖ్యంగా ఈ ఒక్క సినిమా 1300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ ఒక్క సినిమాతో లైమ్ లైటు లోకి రావడమే కాకుండా ఒక్కసారిగా పాన్ ఇండియా హీరోయిన్గా ఓవర్ నైట్ లోనే స్టార్ స్టేటస్ ని సొంతం చేసుకుంది సారా అర్జున్. ఇందులో తన పర్ఫామెన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె తాజాగా తెలుగులో గుణశేఖర్ దర్శకత్వంలో వస్తున్న 'యుఫోరియా' అనే సినిమాలో నటిస్తోంది. ఇదివరకే గుణశేఖర్ సమంతతో శాకుంతలం సినిమా చేసి డిజాస్టర్ ను మూటగట్టుకున్నారు. ఇక ఇప్పుడు నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆధారంగా చేసుకొని ఈ యుఫోరియా సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇందులో సారా అర్జున్ ప్రధాన పాత్రధారిగా నటిస్తోంది. ఈ సినిమా ఫిబ్రవరి 6వ తేదీన విడుదల అవుతున్న నేపథ్యంలో మరొకవైపు తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది సారా అర్జున్. ఇదిలా ఉండగా.. యుఫోరియా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో తన అందాలతో ఆకట్టుకున్న ఈమె.. ఆ ఫోటోలను ఇప్పుడు తన అధికారిక ఖాతా ఇంస్టాగ్రామ్ ద్వారా పంచుకుంది. అందులో రెడ్ కలర్ చీర కట్టుకొని తన అందాలను హైలెట్ చేస్తూ సారా అర్జున్ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చీరకట్టులో అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. మొత్తానికైతే సారా అర్జున్ హీరోయిన్ గా అవతరించిన తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఇలా గ్లామర్ ఒలకబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక అమ్మడి అందానికి ఫిదా అయిన అభిమానులు పలు రకాల కామెంట్లతో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు.



# స్టన్నింగ్ లుక్ లో సెగలు పుట్టిస్తున్న రాశీ ఖన్నా!



రాశీ ఖన్నా.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. యువత ఫేవరెట్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న ఈ సుందరి.. తొలిసారి 2013లో విడుదలైన 'మద్రాస్ కెఫే' అనే అని హిందీ చిత్రంలో భారత ఇంటెలిజెన్స్ అధికారి విక్రమ్ సింగ్ భార్య రూబీ సింగ్ పాత్ర ద్వారా సినీ రంగా ప్రవేశం చేసింది. రూబీ సింగ్ పాత్రలో నటించడానికి ప్రత్యేకమైన శిక్షణ కూడా తీసుకుంది రాశి ఖన్నా. తెలుగులో తొలిసారి అక్కినేని ఫ్యామిలీ ప్రెస్టేజియస్ మూవీగా నిలిచిన 'మనం' సినిమాలో చిన్న పాత్ర పోషించి తెలుగు తెరకు పరిచయమైంది. ఈ ఒక్క పాత్ర ఈమెకు హీరోయిన్గా అవకాశం అందేలా చేసింది. అలా తొలిసారి 'ఊహలు గుసగుసలాడే' అనే సినిమాలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అనే పాత్ర పోషించి తన నటనతో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా హీరోయిన్గా మంచి పేరు దక్కించుకుంది.. ఈ సినిమా తర్వాత వరుసగా జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీం , హైపర్ , జై లవకుశ, రాజా ది గ్రేట్, శ్రీనివాస కళ్యాణం ఇలా పలు తెలుగు చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇటు తెలుగులోనే కాకుండా అటు తమిళ్లో కూడా వరుస సినిమాలు చేసి మెప్పించింది. ఇకపోతే వరుసగా చిత్రాలు చేస్తోంది కానీ స్టార్ హీరోయిన్ రేంజ్ లో అవకాశాలు అయితే లభించడం లేదు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఇందులో శ్రీలీల మరో హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే.. మరోవైపు మరో తెలుగు చిత్రంలో నటిస్తున్న ఈమె అటు హిందీ ' నాగ్జిల్లా: నాగ్ లోక్ కా పెహ్లాకాంద్' అనే హిందీ సినిమాలో కూడా నటిస్తోంది. అంతేకాదు విక్రాంత్ మాస్సే హీరోగా నటిస్తున్న ఒక హిందీ సినిమాలో కూడా అవకాశం దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అలాగే హిందీ వెబ్ సిరీస్ ఫర్జీ 2 లో కూడా రాశిఖన్నా నటిస్తోంది. షాహిద్ కపూర్ తో కలిసి ఈ సీక్వెల్ లో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. అంతేకాదు ఆర్ మాధవన్ తో కలిసి ఒక టైం ట్రావెల్ మూవీ చేస్తున్న ఈమె ఒక పంజాబీ వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది. అలా ప్రస్తుతం వరుస చిత్రాలు, వెబ్ సిరీస్ లతో బిజీగా ఉన్నా రాశీ ఖన్నా తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన బ్లాక్ అవుట్ ఫిట్ ఫోటోలు అభిమానులను మెస్మరైజ్ చేశాయి . ముఖ్యంగా అందాలు ఆరబోస్తూ స్టన్నింగ్ లుక్ లో భిన్నమైన ఫోజులిస్తూ ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఫోటోలు అటు నెటిజన్స్ ని కూడా విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM